రామచంద్రమోహన్‌కు అభినందనలు

విశాలాంధ్ర - సింహాచలం: రాష్ట్ర దేవాదాయశాఖ ఇన్‌చార్జ్ కమిషనర్ కె.రామచంద్ర మోహన్‌ను జిల్లా దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది దుశ్శాలువా, పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. ఇటీవల ఇన్‌చార్జ్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టి శ్రీకాకుళం అరసవెల్లిలో సమావేశానికి వెళ్తూ మార్గ మధ్యంలో ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి కార్య

నిర్వహణాధికారి కార్యాలయంలో కొద్దిసేపు అగారు. కమిషనర్ ఈఓ వి.త్రినాధరావు, జిల్లా దేవాదాయ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపి అరసవల్లి బయలుదేరి వెళ్లారు.

ఫిబ్రవరి 27న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్

కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఉత్తరాంధ్ర పరిధి లోని విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 08.00 నుంచి సాయంత్రం 04.00 గంటల వరకు జరగనుందని, దీనికి సంబంధించిన అన్ని రకాల ప్రక్రియలను అధికార యంత్రాంగం మొదలు పెట్టిందని విశాఖ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం వెలువరించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 29వ తేదీ నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని తెలిపారు. 24 గంటల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ ప్రాంతాల్లో రాజకీయపరమైన పోస్టర్లు, ఫోటోలు తొలగించేందుకు చర్యలు తీసుకోవా ల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియలో భాగంగా గురువారం ఉదయం డీసీపీ అజిత, జిల్లా రెవెన్యూ అధికారి, సహాయక రిటర్నింగ్ అధికారి బీహెచ్ భవానీ శంకర్‌లతో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నామినేషన్ల ప్రక్రియ, నోడల్ అధికారుల నియామకం, పోలింగ్ స్టేషన్లు తదితర అంశాలను సూక్ష్మంగా వివరించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఉత్త రాంధ్ర పరిధిలోని ఆయా జిల్లాల కలెక్టర్లు ఆర్వోలుగా, డీఆర్వోలు ఏఆర్వోలుగా వ్యవహ రిస్తారని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు. ఫిబ్రవరి 03వ తేదీన నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఆ రోజు నుంచి అన్ని ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 11.00 నుంచి సాయంత్రం 03.00 గంటల వరకు కలెక్టర్ కార్యాలయాల్లో నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు. 10వ తేదీ సాయంత్రం 03.00 గంటలతో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందని, 11న పరిశీలన, 13న ఉపసంహరణ ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. 27వ తేదీ ఉయం 08.00 నుంచి సాయంత్రం 04.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. మార్చి 03వ తేదీన కౌంటింగ్ ప్రారంభమవుతుందని, 08వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని కలెక్టర్ వివరించారు. జనరల్ అభ్యర్థులు రూ.10,000, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5,000 ధరావతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఫారం-26 ద్వారా అఫడవిట్ సమర్పించాలన్నారు. డీసీపీ అజిత మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సత్యం, అహింస మార్గాలతోనే భారత దేశ స్వాతంత్ర్యాన్ని సాధించి తెచ్చి పెట్టిన మహోన్నత వ్యక్తి జాతిపిత, బాపూజి మహాత్మాగాంధీ అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జివిఎంసి ప్రధాన కార్యాలయం సమీపంలో సెంట్రల్ పార్కు వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి జివిఎంసి టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు బిపిన్ జైన్, జనసేన పార్టీ ఫోర్ లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి, జివిఎంసి అదనపు కమిషనర్లు డి.వి.రమణ మూర్తి, ఎస్.ఎస్.వర్మ, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) సత్యవేణి, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆదినారాయణ, జోనల్ కమిషనర్ ఫణి రామ్, ఇతర అధికారులు, ఉద్యోగులతో కలిసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు పూలమాలలతో నివాళులర్పించడం జరిగిందన్నారు. గాంధీ నమ్మిన సిద్ధాంతాలు సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, మురికివాడల పరిశుభ్రం తదితర వంటివి చేసేవారని తెలిపారు.

ఈపీడీసీఎల్‌లో: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) కార్పొరేట్ కార్యాలయంలో మహాత్మునికి సంస్థ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. సీతమ్మధారలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ కాంస్య విగ్రహానికి సంస్థ డైరెక్టర్లు, సిజిఎంలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఫైనాన్స్ డి.చంద్రం మాట్లాడుతూ అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముని జీవితం ఆచరణీయమని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వి.విజయలలిత, బి.రామచంద్రప్రసాద్, సిజిఎంలు డి.సుమన్ కళ్యాణి, బి.అశోక్ కుమార్, అచ్చి రవికుమార్, జె.శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్: మహాత్మా గాంధీజీ జీవిత చరిత్ర భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అహింసా మార్గంతో స్వాతంత్ర్య సాధనలో అమోఘమైన పాత్ర పోషించారని కొనియాడారు. మహాత్ముని ప్రస్తావన లేకుండా దేశ చరిత్ర ఉండదని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అందరూ అనుసరించడమే నిజమైన నివాళిగా కలెక్టర్ అభివర్ణించారు. గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆయనతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఏవో ఈశ్వరరావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

భీమిలి: స్థానిక ఎస్‌విఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ వర్ధంతి, అమరవీరుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చీడి విష్ణుమూర్తి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలమే మనకి స్వాతంత్రం అని గాంధీజీ జాతికి చేసినటువంటి సేవలను అందరు గుర్తుంచుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గాంధీజీకి అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.సహదేవుడు, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ బి.ప్రసాద్‌రావు, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ డి ప్రవీణ, డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, ఎస్.శ్రీను, అధ్యాపక బృందం, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి కార్యక్రమాన్ని నడుపూరు గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుత ధర్మాన్ని పాటిస్తే దేనినైనా సాధించుకోవచ్చని మహాత్మా గాంధీ నిరూపించారన్నారు. కార్యక్రమంలో బొడ్డు కృష్ణా రావు, బెల్లాల నాగేశ్వర రావు, వెల్లాలా పెంట బాబు, బొడ్డు వెంకటరావు, బొడ్డు సత్యారావు, వాసు, పిల్లి అప్పారావు, వెంకట రావు, దేవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది: మధురవాడ చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద ఉన్న జాతీయ నాయకుల విగ్రహాలలో ఒకటైన మహాత్మా గాంధీ విగ్రహానికి చంద్రంపాలెం వైసీపీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, విశాఖ జిల్లా వైసీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పిల్లా సూరిబాబు, నాయకులు పి.వి.జి.అప్పారావు, పిల్లా చంద్రశేఖర్, జగుపిల్లి నరేష్, పోతిన పైడిరాజు, పిల్లా అప్పన్న, పిల్లా పోతరాజు, పీస రామారావు, పోతిన శివ, దుక్క వరం, పోతిన కనకరావు, పిల్లా అప్పారావు, బొల్లు అప్పారావు, పిల్లా రాజు, కె.అప్పారావు, జనసేన నాయకులు పిల్లా శ్రీను, జగుపిల్లి నాని, యస్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: మహాత్మా గాంధీ శాంతి అహింసల గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా పేర్కొన్నారు గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని, బాపు ఘాట్ వద్ద ఘన నివాళులర్పించిన షఫీ మాట్లాడుతూ భిన్న మతాలు సంస్కృతులు గల భారతావనిలో ప్రజలను ఐక్యమత్యంతో నడిపించిన గొప్ప యోదుడు గాంధీ అన్నారు. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం సంపాదించి దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులు ప్రసాదించిన మహాత్ముడుని భారతావని ఎప్పటికీ మరువలేదని వెల్లడించారు. పాలకులు ఎవరైనా గాంధీ అడుగుజాడల్లోనే నడవాల్సి ఉంటుందని షఫీ స్పష్టం చేశారు.

తగరపువలస: తాటితూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాల వేసి గాంధీ మహాత్మునికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చేసిన కృషి, ఆయన చేసిన సేవలను ప్రధానోపాధ్యాయులు కరుభుక్త సన్యాసి నాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి.పోతురాజు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన పరిపాలన భవనం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారి జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకో వాలని, ఆయన చూపిన మార్గంలో పయ నించాలని అన్నారు. సత్యం, అహింసల శక్తి, విలువలను మహాత్మా గాంధీ ప్రపంచానికి చాటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గాంధీయన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ ఆచార్య కె.సీతామాణిక్యం, ప్రాంగణ కళాశాలల ప్రిన్సిపల్స్, ఆచార్య నరసింహ రావు, ఎంవిఆర్ రాజు, పద్మశ్రీ, నగరాజ కుమారి, డీన్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులు, పలువురు ఆచార్యులు, పలువురు డిప్యూటీ రిజిస్ట్రార్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, పరిశోధకులు, విద్యార్థులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచగ్రామాల భూ సమస్య పరిష్కారంపై కోరాడ హర్షం

విశాలాంధ్ర - ఆనందపురం: సింహాచలం పంచ గ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేసిన కూటమి ప్రభుత్వానికి భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఎన్నో సంవత్సరాలుగా మొండి సమస్యగా ఉన్న పంచ గ్రామాల భూ సమస్యని గత వైసీపీ ప్రభుత్వం పరిష్కరిస్తామని చెప్పి ఎన్నికలలో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పరిచిన తర్వాత పూర్తిగా విస్మరించి ప్రజలను మోసం చేసిందన్నారు. ఇరుపక్షాల వారు కోర్టు కేసులను రద్దు చేసుకునేలా ఒప్పించి దేవస్థానం ధర్మకర్త అయిన పూసపాటి అశోక్ గజపతి రాజుని ఒప్పించి 92000 కుటుంబాలకు ఊరట కలిగిస్తూ 12149 ఇళ్లను క్రమబద్ధీకరిస్తూ దేవస్థానం కోల్పోయిన 420 ఎకరాల భూమికి బదులు అంతే విలువ చేసే 610 ఎకరాల భూమిని ఇవ్వడానికి అంగీకరించిన రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

విశాఖ ఉక్కును దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతా

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి కుమారస్వామి

విశాలాంధ్ర - గాజువాక: కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి కుమారస్వామి, సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ గురువారం ఉక్కు కర్మాగారన్ని సందర్శించారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని దేశంలో నంబర్ వన్ స్థానానికి తీసుకురావడమే లక్ష్యం అని మంత్రి కుమారస్వామి పునరుద్ఘాటించారు. సంస్థ లాభదాయకత వైపు పయనించే సామర్థ్యాన్ని కలిగి ఉందని ప్రఘాడ విశ్వాసం వ్యక్తం చేశారు. ఉక్కుపై వస్తున్న దుష్ప్రచారం నమ్మవద్దని భరోసా ఇచ్చారు. పార్లమెంటు సభ్యులు ఎం.శ్రీభరత్, సిఎం రమేష్, ఎమ్మెల్యే , టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, సందీప్ పౌండ్రిక్, ఐఎఎస్, సెక్రటరీ ఉక్కు మంత్రిత్వ శాఖ జాయింట్ కార్యదర్శి డాక్టర్ సంజయ్ రాయ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఆర్ఐఎన్ఎల్ సీఎమ్‌డీ (అదనపు బాధ్యత) ఏకే సక్సేనా, విజయనగరం ఎంపీ కే.అప్పలనాయుడు, డైరెక్టర్ (పర్సనల్) డాక్టర్ సీ పాండే, డైరెక్టర్ (ఆర్థిక) సీ హెచ్ ఎస్ ఆర్ వీ జి కే గణేష్, డైరెక్టర్ (వాణిజ్య) జీవీన్ ప్రసాద్, ఆర్ఐఎన్ఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ కరుణ రాజు, ఐఏఎస్, బ్లాస్ట్ ఫర్నేస్ -2 ప్రాంతంలో రిజర్జెన్స్ పార్క్‌ను ప్రారంభించారు. తర్వాత ఉక్కు లోని తెనెట్టి విశ్వనాథం ఆడిటోరియంలో మంత్రి కుమారస్వామి మాట్లాడారు. ఉత్పత్తి రంగంలో గత 3 నెలల్లో స్థిరమైన పురోగతిని సాధించడానికి వీఎస్‌పీ చేసిన పోరాటం, కృష నిబద్ధతకు అభినందనలు తెలిపారు. భారత ఉక్కు పరిశ్రమలో ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా రూ. 11,440 కోట్ల ప్యాకేజీని మంజూరు చేయడం ద్వారా ఆర్ ఐ ఎన్ ఎల్ పునరుద్ధరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చూపిన గొప్ప శ్రద్ధ సహాయానికి కుమారస్వామి కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ ఉక్కు పునరుద్ధరణ కోసం ఉక్కు మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం సహాయం కోరుతూ నిరంతరం కృషి చేసినందుకు కుమారస్వామి తన మంత్రివర్గ సహెూద్యోగి శ్రీనివాస వర్మ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఎంపీలు శ్రీభరత్, విశాఖపట్నం, సీఎం రమేష్ గజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఇతర ప్రజాప్రతినిధులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. విక్షిత్ భారత్-ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా 300 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంలో ఆర్ఐఎన్ఎల్ ప్రధాన పాత్ర పోషిస్తుందని కుమారస్వామి విశ్వాసం వ్యక్తం చేశారు. గత వైభవాన్ని తిరిగి పొందడానికి విశాఖ ఉక్కు ఉద్యోగులు చాలా కష్టపడి పనిచేయాలని భూపతిరాజు శ్రీనివాస వర్మ కోరారు.

అప్పన్న దేవస్థానంలో కాంట్రాక్ట్ సిబ్బంది ఇష్టారాజ్యం

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖలో ఉన్న సింహాద్రినాధుని దేవస్థానంలో పొరుగు సేవల కాంట్రాక్ట్ సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతుంది. పొరపాటున దేవస్థాన ఈఓ లేదా అధికారి లేదా సిబ్బంది వారిని ఏమైనా అంటే అంతే సంగతులు. స్వామివారి భక్తులు ఇచ్చిన ఫిర్యాదులకు విలువ లేదు కదా చర్యలు కూడా శున్యం. శత శాతం ఎక్కడా నిజాయితీ కష్టం. కానీ కొద్ది శాతమైనా పూర్తిగా దేవుని సన్నిధిలో సేవలు చేస్తున్నాం అన్న భక్తి భావన కలిగి ఉండాలి. పది మంది నడిచే దారిలో వెళ్లాల నేది నానుడి. కానీ దానిని గుడ్డిగా అనుసరిం చలేము కదా. ఆ దారి మనకు ఎంతవరకు పనికొస్తుంది, ఇంకా మంచి మార్గాలేమైనా ఉన్నాయా అని ఎవరైనా ఆలోచిస్తారు. ఆలయ భవిష్యత్తు, అభివృద్ధి సంబంధించిన విషయమైతే మరింత జాగరూకతతో వ్యవహ రించాలి. కానీ ఇక్కడ మాత్రం శాశ్వత ఉద్యోగి కంటే పొరుగు సేవలు, కాంట్రాక్ట్ సిబ్బంది, సెక్యూరిటీ గార్డులదే రాజ్యం. పొరపాటున వారిపై చర్యలకు పాల్పడితే ఎవరో రాజకీయ నాయకులు, లేదా ప్రము ఖులు నేరుగా ఈఓకి ఫోన్ చేసి ఏం సర్ మా వాడిని ఏదో అన్నారట ఈసారికి వదిలే యండి అంటూ ఫోన్‌లు వస్తాయని కొంతమంది సిబ్బంది, అధికారులు అంటున్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ జీ.ఓ ప్రకారం ప్రతీ మూడు నెలలకు ఒకసారి అంతర్గత బదిలీలు చేయాలని ఆదే శాలు జారీచేసింది. అయితే కొంతమందికి మాత్రమే బదిలీలు జరుగుతున్నాయి. ఏళ్ల తరబడి కొంతమంది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఆయా విభాగాల నుండి బదిలీలు కావడం లేదు. ఏ ప్రభుత్వం అయినా, ఏ అధికారి అయిన వారి చెంతన చేరి ప్రసన్నం చేసుకోవడం వారికి నచ్చినట్లు విధులు నిర్వర్తిస్తున్నారు. సింహాద్రి అప్పన్న మా చెడ్డ మంచోడు సుమా..ఏదో ఒక దశలో ఆ సింహాద్రి నాథుడే ఓ చూపు చూస్తారని అధికా రులు, సిబ్బంది, స్థానికులు అనుకుంటున్నారు.

నూరు బాషా ముస్లిం శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర - విశాఖ: నూరు బాషా ముస్లింలకు స్మశాన వాటికలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమారికి విశాఖ జిల్లా నూరు బాషా ముస్లిం సంక్షేమ సేవా సంఘం నాయకులు గురువారం వినతి పత్రం పత్రం ఇచ్చారు. స్మశాన వాటిక లేని చోట స్థలం కేటాయించాలని, మదర్సా స్కూలుకు ఉర్దూ టీచర్లను ఏర్పాటు చేయాలని, మాంసం వ్యాపారం చేస్తున్న వ్యాపారులకు ఆరిలోవ, పెందుర్తి, తగరపలసల్లో మేకలు కమేలాలు అందుబాటులో ఉండేటట్టు చూడాలని, రంజాన్, బక్రీదులకు, ఈద్గా స్థలం కేటాయించాలని, షాదిఖానాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ రెహమాన్ , షేక్ నాగూర్, షేక్ బాబ్జి, షేక్ సుభాన్, షేక్ బాబ్జి, షేక్ మౌలా, షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గీతంలో అట్టహాసంగా "జెమ్-25" ప్రారంభం

విశాలాంధ్ర - మధురవాడ: వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు క్రీడా, సాంస్కృతిక నైపుణ్యాలను వెలికి తీయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న గీతం ఎక్స్‌లెన్స్ మీట్-25 (జెమ్) గురువారం అట్టహాసంగా ప్రాంభమైంది. జెమ్-25 కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన లేక్‌మేన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన ప్రముఖ పర్యావరణ వేత్త ఎమ్.ఆనంద్ ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతి వెలిగించి ఈ ఉత్సవాలను ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యతగా పర్యావరణాన్ని పరిరక్షిం చాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఆక్రమణలకు, నిర్లక్ష్యానికి గురవుతున్న వివిధ రాష్ట్రాలలోని నీటి చెలమలు, సరస్సులను పున రుద్ధరించాడానికి తాను చేస్తున్న కృషిలో యువత భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణిపప్పు మాట్లాడుతూ గత 33 సవత్సరాలుగా "జెమ్"ను జాతీయ స్థాయిలో నిర్వహిస్తూ వస్తున్నామని ఎందరో విద్యార్థుల ప్రతిభకు వేదికగా జెమ్ నిలిచిందన్నారు. కార్యక్రమంలో జెమ్ కన్వీనర్ డాక్టర్ బి.కృష్ణకుమారి, జెమ్-25 ఛీఫ్ ఎగ్జి క్యూటివ్ ఆఫీసర్ ఎస్.ఎస్.మిశ్రా, జెమ్‌కో సిఇఓ కె.చెర్రి హేడ్‌స, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ కె.లుబ్జా నిహార్ పాల్గొన్నారు.

వైసీపీ నగర మహిళా విభాగం అధ్యక్షురాలుగా పేడాడ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: నగర వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా పేడాడ రమణి కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, విశాఖపట్నం వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు ఇతర ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను, పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

పెంటమాంబ ఆలయానికి ఏఐటీయూసీ విరాళం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: పెద గంట్యాడ నెల్లిముక్కు గ్రామ పంచాయతీ ప్రజల ఆరాధ్య దేవత శ్రీ పెంటమాంబ ఆలయ కమిటీ పెద్దలకు, స్టీల్‌ప్లాంట్ గుర్తింపు సంఘం, స్థానిక కమ్యూనిటీ వెల్ఫేర్ సెంటర్ సభ్యులు విరాళాన్ని అందించారు.స్టీల్ ప్లాంట్ ఆర్థిక సమస్యలు వలన సిడబ్ల్యూసి నుండి ఇవ్వవలసిన విరాళం పన్నెండు వేల రూపాయలు ఆలస్యమైందని, ఇక మీదట పండగ తేదీల్లో సాంస్కృతిక కార్యక్రమం ఖర్చులు అందజేస్తామని పెదగంట్యాడ సిడబ్ల్యూసి కార్యదర్శి ఊరుకుటి రమణయ్య, కోశా ధికారి నందికి చిన్నరావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి పెద్దలు గోందేశీ మహేశ్వర రెడ్డి, పులి రమణ రెడ్డి, గోందేశీ అప్పలరెడ్డి, యేల్లేటి శ్రీనివాస రావు, దొమ్మేటి అప్పారావు, పిట్ట కుంచారావు, నీలాపు పరదేశీ, ముద్దుర్తి శ్రీరామమూర్తి, గోందేశీ పెంటయ్యారెడ్డి, సుమన్ రెడ్డి, చేట్ల రామారావు, నామాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ రీడర్ల క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు సంబంధించిన వాల్ క్యాలెండర్‌ను ఈపీడీ సీఎల్ సీఎండీ పృథ్వీతేజ విశాఖపట్నంలోని కార్యాలయంలో ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, విద్యుత్ మీటర్ రీడర్ల యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎం.బాల కాశి, మీటర్ రీడర్ల విశాఖ జిల్లా నాయకులు క్రాంతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీటర్ రీడర్ల ప్రధాన సమస్యలైన ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించడం, సంస్థలు మీటర్ రీడర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, వేతనాల పెంపు వంటి ప్రధాన డిమాండ్‌పై నాయకులు సీఎండీతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయండి

విశాలాంధ్ర - విశాఖ: యుహెచ్ 3 హెచ్ యుద్ధ హెలికాప్టర్ మ్యూజియం నిర్మాణ పనులను ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేసి ప్రారంభో త్సవానికి ఏర్పాట్లు చేయాలని వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. ఆయన గురువారం యుహెచ్ 3 హెచ్ యుద్ధ హెలికాప్టర్ మ్యూజి యం, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ అండ్ కమర్షి యల్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ అండ్ కమర్షియల్ కాంప్లెక్స్ వద్ద పచ్చదనం కోసం మొక్కలు నాటాలని డివిజనల్ అటవీ అధికారి శివానీకి సూచించారు. అలాట్ మెంట్, లీగల్, రెవెన్యూ, పరిపాలనా విభాగాల పనితీరును సమీక్షిస్తూ దుకాణదారుల వద్ద పేరుకుపోయిన అద్దె బకాయిలను తక్షణమే వసూలు చేయాలని లేని పక్షంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ రమేష్, కార్యదర్శి మురలీకృష్ణ, పర్యవేక్షక ఇంజినీర్ బల రామరాజు, కార్యనిర్వహక ఇంజినీర్లు మధు సుధన్, దుర్గా ప్రసాద్, రామరాజు, ఉపకార్యనిర్వా హక ఇంజ నీర్లు, సహాయ ఇంజనీర్లు, పరిపాలనా ధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కుమారస్వామి కాన్వాయ్‌లో ప్రమాదం

దెబ్బతిన్న జీవీఎల్ నరసింహారావు కారు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి కాన్వాయ్‌లో తృటిలో ప్రమాదం తప్పింది. విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకున్న కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాస్ వర్మలకు ఎయిర్ పోర్టులో ఎంపీలు భరత్, అప్పలనాయుడు, ఇతర టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ. 11, 440 కోట్ల ప్యాకేజీని ప్రకటించిన తర్వాత తొలిసారి కుమారస్వామి రావడంతో ఆయనకు గ్రాండ్ వెల్ కమ్ పలికారు. అక్కడి నుంచి వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు వెళుతున్న సమయంలో కాన్వా య్‌లోని మూడు వాహనాలు ఒకదానితో మరొకటి ఢీకొన్నాయి. మొత్తం ఎనిమిది వాహనాల కాన్వాయ్‌లో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మూడు కార్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ వాహనాల్లో ఒకటి మాజీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావుది కావడం గమనార్హం. అయితే, ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఉక్కు, పెట్రోకెమికల్ రంగాలపై నీతి అయోగ్ చర్చ

విశాలాంధ్ర – విశాఖ: వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో నీతిఆయోగ్ ప్రధాన ప్రగతి చోదకాలైన ఉక్కు పెట్రోకెమికల్ రంగాలపై నీతి ఆయోగ్ సభ్యులు ఎస్ కిషోర్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమీషనర్ మరియు నీతిఆయాగ్ నోడల్ అధికారి కెఎస్ విశ్వనాథన్, ఇన్ఫ స్టిట్యూట్ ఫర్ సస్టైయినబుల్ ఎంప్లాయిమెంట్ అండ్ గ్రోత్ (ఐఎస్ఇజి) తరుపున శిరీష్ శాంకే కూలంకుషంగా చర్చించారు.

కేంద్రమంత్రులకు స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర – పెదగంట్యాడ: విశాఖ ఉక్కు కర్మాగారానికి ఊపిరి పోసే దిశగా 11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించిన అనంతరం విశాఖ ఉక్కు కర్మాగారం సందర్శనకు విచ్చేసిన కేంద్ర ఉక్కు శాఖా మంత్రి కుమార స్వామికి, ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస రాజుకి కృతజ్ఞతలు తెలిపేందుకు

పెదగంట్యాడ టీడీపీ శ్రేణులు తరలివెళ్లాయి. అలాగే పార్లమెంట్ సభ్యులు శ్రీ శ్రీభరత్‌కి, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సిఎం రమేష్‌కి, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకి కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, నాయకులు శ్రీమునిరి శ్రీనివాసరావు, ములకలపల్లి పెంటయ్య, పెద్దాడ సోము నాయుడు, టేకేటి అప్పారావు, పులి శ్రీరామ రెడ్డి, దొమ్మేటి పెరుమాళ్, చట్టి సన్నీ, మొల్లి సీతారామ్ మొల్లి అప్పారావు, మొల్లి అప్పల నాయుడు, ఊరుకుటి అప్పలరాజు, మొల్లి రమణ, నామాల అప్పారావు, దొమ్మేటి నాగరాజు, ఏళ్ళంకి రమణ, భాస్కర్ పులి అప్పల రెడ్డి, గురునాథం, సత్యం, ఏళ్లాజిరావు తదితరులు పాల్గొన్నారు.

డిల్లీ దిల్‌వాలేపై హైదరాబాద్ సూపర్ స్టార్స్ విజయం

విశాలాంధ్ర – విశాఖ సిటీ: ప్రపంచ పికిల్‌బాల్ లీగ్‌లో హైదరాబాద్ సూపర్‌స్టార్స్ 4-1 తేడాతో డిల్లీ దిల్‌వాలేపై తిరుగులేని విజయం సాధించింది. ఎడ్వర్డో ఇరిజారీ పురుషుల సింగిల్స్‌లో మెరుపు ఆరంభాన్ని అందించారు. మాక్స్ ఫ్రీమాన్‌పై 24-9తో విజయం సాధించి వెనక్కి తిరిగి చూసుకోలేదు. మహిళల డబుల్స్‌లో సూపర్‌స్టార్లు ఎదురుదెబ్బ కొట్టారు. ఇక్కడ కరోలినా ఓవ్‌జారెక్‌తో కలిసి లుడోవికా స్కియాకీ అరంగేట్రం చేసింది. హైదరాబాద్‌కు తక్కువ స్కోరింగ్ అయినా 14-7 విజయాన్ని సాధించింది. పురుషుల డబుల్స్ హెూరాహెూరీ పోరులో హైదరాబాద్ తన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. డిల్లీ నుంచి సెకండ్ హాఫ్‌లో పోరాటం ఉన్నప్పటికి, రాస్ విట్టేకర్, మాక్స్ ఫ్రీమాన్ 10-8తో కెంటా మియోషి, లియాండర్ లాజారోలను అధిగమించారు. లైన్‌లో టై కావడంతో.. మహిళల సింగిల్స్‌లో మదలీనా గ్రిగోరియు తన శక్తిని ఉపయోగించి అలెక్సా షుల్‌ను 22-8తో ఓడించి, హైదరాబాద్‌కు విజయాన్ని అందించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మరో గట్టి పోటీ కనిపించింది. డిల్లీ ప్రయత్నాలు చేసినప్పటికి హైదరాబాద్ 11-9తో తమ ఆధిపత్యాన్ని చూపిస్తూ విజయాన్ని సొంతం చేసుకుంది.

బిజెపి జిల్లా అధ్యక్షునికి ముమ్మన శుభాకాంక్షలు

విశాలాంధ్ర – పెందుర్తి: భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన పరుశు రామరాజును గురువారం బిజెపి నేత, జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం ఉదయం బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి నగరంలోని పార్టీ కార్యాలయంలో పరుశురామరాజును

మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్పొరేటర్ తో పాటు (చినముషీడివాడ మండలం)బిజెపి 95,97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్, బీజేవైఎం పెందుర్తి కన్వీనర్ శ్రీకాంత్, రాపర్తి దుర్గాప్రసాద్,వెంకటేష్,కంచిబోయిన వెంకట సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే పంచకర్ల కృతజ్ఞతలు

విశాలాంధ్ర – పెందుర్తి: సింహాచలం పంచ గ్రామాల భూ సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. విజయవాడలో సింహాచలం దేవస్థానం పంచ గ్రామాల భూ సమస్యపై నిర్వహించిన సమీక్ష కార్యక్రమం సందర్భంగా పంచ గ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నందుకు చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఎన్డీఏ ప్రభుత్వం తూచ తప్పకుండా అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఫ్యాషన్ టూర్ బ్లెండర్స్‌తో నూతన ఫ్యాషన్ ఆవిష్కరణలు

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఫ్యాషన్ టూర్ బ్లెండర్స్‌తో నూతన ఫ్యాషన్ ఆవిష్కరణలు జరుపుతూ బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ఇప్పటి వరకు తమ అత్యంత గొప్ప ఎడిషన్ ను విడుదల చేసింది. ఫ్యాషన్ కేవలం ప్రారంభం మాత్రమే అయిన 'ద వన్ అండ్ వోన్లీ' ప్రపంచాన్ని సృష్టిస్తుంది. ఈ టూర్ యొక్క 2025 ఎడిషన్ అసాధారణమైనదిగా మారిన ఆధునికమైన అవతారాన్ని విడుదల చేస్తుంది. అంతర్జాతీయ ఫ్యాషన్, మ్యూజిక్, స్వచ్ఛమైన ఆశ్చర్యాన్ని ప్రేరేపించే వినోదంలో గొప్ప ప్రదర్శనలు తెస్తోంది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్ డి సి ఐ)తో మరోసారి చేతులు కలిపిన ఫ్యాషన్ టూర్ తమ అందమైన మరియు ప్రలోభపరిచే సారాంశాన్ని భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన, భారతదేశంలో అత్యంతగా కోరుకునే స్టైల్ దిగ్గజాలు కొంతమందితో కలిసి సంబరం చేస్తోంది. ప్రతి నగరంలో, టూర్ విలక్షణమైన వ్యాఖ్యానాలు సృష్టిస్తుంది, తమ దిగ్గజపు ప్రపంచం యొక్క విలక్షణమైన వ్యాఖ్యానాలను చూపిస్తోంది. భారతదేశపు ఒక నిజమైన ఫ్యాషన్ దిగ్గజం, రోహిత్ బల్ తన కళాత్మకమైన ప్రతిభను మళ్లీ గుర్తు చేసుకుంటూ ఎన్నో సంవత్సరాలుగా తనకు సన్నిహితంగా ఉన్న ఫ్యాషన్, బాలీవుడ్, మీడియా మరియు వ్యాపార రంగాలకు చెందిన 70 మందికి పైగా ప్రముఖ వ్యక్తులతో కలిసి తన కళాత్మక ప్రతిభను గుర్తు చేసుకునే అద్భుతమైన సంబరంతో ఇది గురుగ్రామ్ లో ప్రారంభమవుతుంది.

హెచ్‌ఎంఎస్ఐ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన

విశాలాంధ్ర – విశాఖపట్నం: రోడ్డు భద్రత పట్ల తనకున్న అచంచలమైన నిబద్ధతను ప్రదర్శిస్తూ హెూండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ ఎం ఎస్ ఐ) ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలులో రోడ్డు భద్రతపై అవగాహన ప్రచారం నిర్వహించింది. ఈ చౌరవ కేంద్రీయ విద్యాలయం, ఆంధ్రా హైస్కూల్ మరియు శ్రీ నేతాజీ హైస్కూల్ నుండి 2300 మంది విద్యార్థులు మరియు సిబ్బందికి చక్కని అవగాహనను అందించింది, యువతలో బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తనను పెంపొందించడంలో హెచ్‌ఎంఎస్ఐ యొక్క అంకితభావాన్ని ఇది బలోపేతం చేసింది. సురక్షితమైన ట్రాఫిక్ వాతావరణాన్ని నిర్మించడంలో యువత యొక్క కీలక పాత్రను గుర్తించి హెచ్ ఎం ఎస్ ఐ ఇంటరాక్టివ్ మరియు ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా సురక్షిత రహదారి పద్ధతులను పెంపొం దించేందుకు ప్రచారాలను రూపొందించింది. ఈ ప్రచారాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర సంస్థలలో నిర్వహించి, విద్యార్థులు మరియు యువతలో రోడ్డు భద్రతా అవగాహనను పెంచి, రహదారి వినియోగంలో బాధ్యతాయుతమైన మార్పులను తీసుకువచ్చే లక్ష్యాన్ని కలిగి ఉంటాయి.

కత్తితో దాడిచేసిన వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర – భీమిలి: సెలూన్ కత్తితో దాడి చేసి గాయపరచిన వ్యక్తిని భీమిలి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. భీమిలి సీఐ సుధాకర్ అందించిన వివరాల ప్రకారం మండలంలోని చేపలుప్పాడ గ్రామం పుక్కళ్ళ పాలెం నకు చెందిన వాసుపల్లి నవీన్ కు, పుక్కళ్ళ దాసుకు పాత తగాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం అనగా 29 వతేది సుమారు రాత్రి 9.30 సమయం లో ఇద్దరి మధ్య వాగ్వాదం జరగగా పుక్కళ్ళ దాసు సెలూన్ లో ఉపయోగించే కత్తి తీసుకుని నవీన్ తొడ, వీపు పై గాయపరిచాడు. బంధువులు స్థానికులు నవీన్ ను వెంటనే స్థానిక భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించి, అనంతరం వైద్యుల సలహా మేరకు విశాఖపట్నం కేజీహెచ్ లో చేర్పించారు. నవీన్ ఫిర్యాదు మేరకు భీమిలి పోలీస్ లు కేసు నమోదు చేసి దాసు ను అరెస్ట్ చేసారు. ఈ కేసును ఎస్ ఐ హరీష్ దర్యాప్తు చేస్తున్నారు.

దిఖోగే తొ బికోగే ప్రచారాన్ని ప్రారంభించిన అమెజాన్ ఇండియా

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారతదేశంలోని చిన్న వ్యాపారాలకు దాని డిజిటల్ మార్కెట్‌ప్లేస్‌లలో అమ్మకాలు ఎలా సరళమైనవి మరియు ప్రభావవంతంగా ఉంటాయో అవగాహనను బలోపేతం కల్పించటానికి ఒక కొత్త బ్రాండ్ ప్రచారాన్ని అమెజాన్ ఇండియా ప్రారంభించింది. ఈ ప్రచారంలో మూడు సృజనాత్మక మరియు హాస్యభరితమైన వాణిజ్య ప్రకటనలు ఉన్నాయి. ప్రతి ఒక్కటి విక్రేతలు తమ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి మరియు విక్రయించడానికి అసాధారణ మార్గాలను తీసుకునే విభిన్న దృశ్యాన్ని చూపుతుంది. ఈ వీడియోలు విక్రేతల కోసం అమెజాన్ మార్కెట్‌ప్లేస్‌ల ప్రయోజనాలను హైలైట్ చేస్తాయి. వీటిలో విస్తృత కస్టమర్ బేస్, భారతదేశంలోని 100 శాతం సర్వీస్ చేయగల పిన్ కోడ్‌లకు చేరుకోగల అవకాశం మరియు 18 కి పైగా గ్లోబల్ మార్కెట్‌ప్లేస్‌లకు అవకాశాలు ఉంటాయి.

మహాత్మునికి ఘన నివాళులర్పించిన యతిరాజుల

విశాలాంధ్ర – పెందుర్తి: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ 94 వ వార్డు అప్పల నరసయ్య కాలనీలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి యతిరాజుల నాగేశ్వరరావు ఘన నివాళులర్పించారు. వైసిపి నాయకులు రామరాజు, బుజ్జి, అప్పారావు కార్యకర్తలు, మహిళలతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాగేశ్వరరావు దేశానికి ఆయన అందించిన సేవలను ప్రస్తుతించారు. శాంతి అహింస విధానంతో సువిశాల భారతావనిని ఏకతాటిపైకి తీసుకువచ్చి దేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టారని పేర్కొన్నారు. మహాత్ముడు దేశానికి అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, మహాత్ముని అడుగుజాడల్లో నడవడమే మనం ఆయనకిచ్చిన నిజమైన నివాళి అని యతిరాజుల నాగేశ్వరరావు వెల్లడించారు.

స్పీకర్ వ్యాఖ్యలు సరికావు

విశాలాంధ్ర- విశాఖపట్నం: ఇటీవలే ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గిరిజనుల హక్కుల చట్టాల కోసం వ్యతిరేకంగా వ్యాఖ్యానించారని, ఇది తగదని వైయస్సార్ సిపి అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తేడబరికి సురేష్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసులకు అవమాన పరిచేల, గిరిజనుల మనోభావలను భంగం కలిగించేల మాట్లాడిన అయ్యన్నపాత్రుడుని తక్షణమే అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలన్నారు. ఆయన మాటలను వెనక్కి తీసుకోవాలని గిరిజన ప్రాంతంలో ఆదివాసుల హక్కులు చట్టాలు జోలికొస్తే ఊరుకోబోమని, గిరిజన ప్రాంతంలో ఉన్న ఆదివాసులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మూగ జీవాల పట్ల కరుణతో వ్యవహరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: మూగ జీవాల పట్ల ప్రేమ కరుణతో వ్యవహరించాలని, ఇందుకు సంబంధిత సంఘ సభ్యులు చట్టం అమలులో కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జీవ హింసా నివారణ చట్టం సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లా ఎస్ పి సిఎ సెప్టెంబర్ 4, 2017 రిజిస్ట్రేషన్ అయిందని, ఈ సంఘానికి చైర్మన్, ప్రెసిడెంట్‌గా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు. ఇందులో వివిధ విభాగాలుకు చెందిన 18 జిల్లా అధికారులు సభ్యులుగా వుంటారు. జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పటివరకు తీసుకున్న జంతు హింసా నిరోధక చర్యలు వివరించారు. జిల్లా స్థాయి గోశాల నిర్మాణానికి ఆనందపురం మండలం కుసలవాడలో 5 ఎకరాలు కేటాయించారని తెలిపారు. ఇందులో ఒక షెడ్, రెండు నీటి తొట్టెల నిర్మాణం పూర్తి అయిందని ఇప్పటివరకు 3,97,923 రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. అనధికార వద శాలలు ఇప్పటికీ పనిచేస్తున్నాయని ప్రదీప్ కుమార్ నాథ్ చెప్పటం తో పోలీసులు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వీధి కుక్కల సంతతి నిరోధానికి 3 ప్రాంతాల్లో 4 పశు వైద్యులతో రోజుకు 150 ఆపరేషన్ చెయ్యాలని కృషి చేస్తున్నట్టు జీవీఎంసీ అధికారి డా. కిషోర్ తెలిపారు. సముద్ర జలాలు కలుషిత కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాబేలు సంరక్షణకు 112 కు కాల్ చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ, ఎసిపి మహిళా పోలీసుతోపాటు అటవీ శాఖ, రవాణా, వాణిజ్య పన్నులు, మార్కెటింగ్, జిల్లా పంచాయితీ, మున్సిపాలిటీ, అధికారులతో పాటు డిపిఓ , జంతు ప్రేమికులు, పశు సంవర్ధక శాఖ ఉప సందాలకులు డా. చంద్ర శేఖర్, సహాయ సంచాలకులు డా. మాదిన ప్రసాదరావు, రాజశేఖర్, సృజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృత్తివిద్యా కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర – భీమిలి: ప్రతీ విద్యార్థి వృత్తి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకొని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అలవర్చుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమునిపట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వివిధ రంగాల్లో అందించిన వృత్తి విద్యా కోర్సులకు సంబంధించిన సర్టిఫికెట్లను ముఖ్య అతిధిగా విచ్చేసిన 3వ వార్డు కార్పొరేటర్ ప్రతినిధి గంటా నూకరాజు చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల నైపుణ్యానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రిన్సిపాల్ మన భీమిలి కళాశాలకు రావడం మీ అందరి అదృష్టమని విద్యార్థులనుద్దేశించి అన్నారు. ప్రిన్సిపాల్ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృత్తివిద్యా కోర్సులకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో మీకు తెలుసని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం 20లక్షల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తుందని అందులో మీరుకూడా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ మాట్లాడుతూ భీమునిపట్నంలో ఉన్న కృష్ణంరాజు పేటకు చెందిన బెస్ట్ ఫ్రెండ్స్ మెడికల్ సెంటర్ మేనేజ్మెంట్ డైరెక్టర్ పల్లా నూరిబాబు సమక్షంలో నిర్వహించిన వృత్తి విద్యా కోర్సులు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్‌లో శిక్షణ పొందిన వన్ మంత్ జాబ్ ట్రైనింగ్ సర్టిఫికెట్లను గంటా నూకరాజు చేతులమీదుగా అందజేయడం అయిందని అన్నారు. కళాశాల సిబ్బంది కె.నాయుడు, మురళి, పూర్వ విద్యార్థులు గుణ, సంధ్య, ప్రవళిక కూడా ల్యాబ్ టెక్నీషియన్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించిన వారిలో ఉన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వి.హనుమంతరావు, పి.అరుణలకు గంటా నూకరాజు చేతులమీదుగా శాలువాతో సత్కరించి, మెమెంటో ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ బోర్డు సభ్యులు కనకల నాయుడు, మెడికల్ సెంటర్ ఇంచార్జ్ వాసుపల్లి గుణ, టెక్నికల్ సూపర్ వైజర్ గరికిన సంధ్య, అడ్మిన్ దౌలపల్లి ప్రవళిక పాల్గొన్నారు.

మాంగనీస్ ఓర్ హ్యాండ్లింగ్‌లో విశాఖపట్నం పోర్ట్ నూతన రికార్డు

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: విశాఖపట్నం పోర్ట్ సరుకు నిర్వహణలో మరో ఘనతను సాధించింది. వీఎస్‌పీఎల్ బెర్త్ (ఈస్ట్ క్వే-8) వద్ద 29 జనవరి 2025న, ఎంవి ఎన్‌బీ వివా నౌకలో 22,746 మెట్రిక్ టన్నుల మాంగనీస్ ఓర్ లోడింగ్ పూర్తి చేయడం ద్వారా పోర్ట్ నూతన రికార్డు నెలకొల్పింది. తద్వారా గతంలో 4 ఆగస్టు 2024న ఎంవి సోమనాథ్ నౌకలో ఈస్ట్ క్వే-7 వద్ద 22,359 మెట్రిక్ టన్నులు లోడ్ చేయడం ద్వారా నెలకొల్పిన రికార్డ్‌ను తిరగరాసింది. బోత్ర షిప్పింగ్ సర్వీసెస్ ఏజెన్సీ చేపట్టిన మాంగనీస్ హ్యాండ్లింగ్ ద్వారా, తక్కువ సమయంలో అధిక సామర్థ్యంతో కార్గో హ్యాండ్లింగ్ సాధ్యమైంది. ఈ రికార్డు విశాఖపట్నం పోర్ట్ యొక్క సమర్థత, నిర్వహణ సామర్థ్యాన్ని తెలియజేస్తోంది. తద్వారా పెద్ద ఎత్తున ఎగుమతి కార్యకలాపాలను మరింత సులభతరం చేస్తోంది. పోర్ట్‌లో మాంగనీస్ ఓర్ హ్యాండ్లింగ్ డేటా ప్రకారం ఏప్రిల్ 2024 నుంచి 29 జనవరి 2025 వరకు పోర్ట్ 98 నౌకల ద్వారా 31,34,058 మెట్రిక్ టన్నుల మాంగనీస్ ఓర్‌ను విజయవంతంగా నిర్వహించింది. గత ఏడాది ఇదే సమయానికి పోర్ట్ 25.14 లక్షల మెట్రిక్ టన్నుల మాంగనీస్ ఓర్‌ను హ్యాండిల్ చేయగా, ఈ ఏడాది భారీ వృద్ధిని సాధించింది. ఇది బల్క్ కార్గో ఎగుమతిలో పోర్ట్ ప్రాధాన్యతను తెలియజేయడమేకాక దేశ ఆర్థిక వృద్ధిలో పోర్ట్ ప్రాముఖ్యతని తెలియజేస్తోంది. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఒకే నెలలో అత్యధిక మాంగనీస్ ఓర్‌ను నిర్వహించిన రికార్డును కూడా ఈ ఆర్థిక సంవత్సరంలో నెలకొల్పింది. 2024 మే నెలలో అత్యధిక మాంగనీస్ ఓర్ డిశ్చార్జ్ చేయడం ద్వారా ఈ ఘనత సాధించింది. 17 నౌకల ద్వారా 4,37,270 మెట్రిక్ టన్నుల మాంగనీస్ ఓర్‌ను డిశ్చార్జ్ చేయడం ద్వారా, 2023 జూలైలో నమోదైన 3,66,752 మెట్రిక్ టన్నుల పాత రికార్డును అధిగమించింది. విశాఖపట్నం పోర్ట్ 90 ఏళ్ల ఘన చరిత్రలో ఇది మరో కీలకమైన మైలురాయి. పోర్ట్ సామర్థ్యాన్ని మరింత పెంచుతూ, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ పోర్ట్ చరిత్రలోనే అతిపెద్ద కార్గో నౌకను విజయవంతంగా నిర్వహించింది. ఎంవి హ్యాహైన్ నౌక (ఎల్‌ఓఏ 299.92 మీటర్లు, బీమ్: 50.00 మీటర్లు) 25 జూలై 2024 ఉదయం 07:53 గంటలకు పోర్ట్‌కు చేరుకుంది. 11:40 గంటలకు వీజీసీబీ వద్ద బర్త్ అవ్వగా, మొత్తం 1,99,900 మెట్రిక్ టన్నుల మాంగనీస్ ఓర్‌ను డిశ్చార్జ్ చేసింది. ఈ రికార్డును అధిగమిస్తూ, 27 జనవరి 2025న ఎంవి పింక్ సాండ్స్ (ఎల్‌ఓఏ 299.95 మీటర్లు, బీమ్: 50.00 మీటర్లు) విశాఖపట్నం పోర్ట్‌లోకి ప్రవేశించింది. 02:14 గంటలకు వచ్చిన ఈ నౌక 06:45 గంటలకు వీజీసీబీ వద్ద బర్త్ అయి, 2,04,500 మెట్రిక్ టన్నుల మాంగనీస్ ఓర్‌ను విజయవంతంగా డిశ్చార్జ్ చేసింది. తద్వారా మంగనిస్ ఓర్ నిర్వహణలో దేశంలోనే ఒకే షిప్ ద్వారా అత్యధికంగా మాంగనీస్ నిర్వహించిన రికార్డ్ నెలకొల్పింది. వివిధ రకాల సరుకులను భారీగా నిర్వహిస్తూ విశాఖపట్నం పోర్ట్ బల్క్ కార్గో హ్యాండ్లింగ్‌లో దేశంలోనే ఒక ప్రధాన కేంద్రంగా నిలుస్తోంది.

చిన్న శ్రీనుకు వైసీపీ శ్రేణులు స్వాగతం

విశాలాంధ్ర – పద్మనాభం: పద్మనాభం మండలంలో నూతనంగా వైయస్సార్ పార్టీ భీమిలి నియోజకవర్గం ఇన్చార్జిగా నియమితులైన మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కు పద్మనాభం మండలం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, ఎంపీపీ కే రాంబాబు,జడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ మధ్యన స్వాగతం పలికారు. అలాగే విశాఖపట్నం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్,మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ముందుగా మండలంలోని అనంత పద్మనాభ స్వామి వారిని దర్శించుకొని అనంతరం రెడ్డిపల్లి లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశ నికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ స్థానిక నాయకుడైన చిన్న శ్రీను ను రాష్ట్రంలో అతిపెద్ద నియోజకవర్గమైన భీమిలి కు ఇన్చార్జిగా నియమించటం ఎంతో సంతోషమని నిరుస్తాహంతో ఉన్న ఈ నియోజకవర్గంలో వైసిపి కేడర్ కు మరల పూర్వ వైభవం వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన భీమిలి కు చిన్న శ్రీను లాంటి వ్యక్తి ఎంతైనా అవసరమని ప్రతి కార్యకర్తకు అండగా ఉండే వ్యక్తిని ఆయన నన్నారు. ఇచ్చిన మాట కు కట్టుబడి వ్యక్తి మన జగన్ మోహన్ రెడ్డి అయితే అధికారం కోసం జనాలు మోసం చేసే వ్యక్తి చంద్రబాబు నాయుడుని పార్టీ గెలిచి ఎనిమిది నెలలు అవుతున్న కూటమి ప్రభుత్వం చేతకాని ప్రభుత్వం అయిపోయిందని నమ్మిన వాళ్లను నట్టేట ముంచిందని ఆయన అన్నారు. అనంతరం మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ తనదైన శైలిలో మాట్లాడుతూ కార్యకర్తలకు ఉత్సాహాన్ని ఇచ్చారు. ఎక్కడి నుంచో వచ్చినవాడు ఇక్కడ కేడర్ లేని వాళ్ళు కూడా ఎమ్మెల్యేలుగా గెలిచారంటే అది ఒక జగన్మోహన్ రెడ్డి ని చూసి, కార్యకర్తల కష్టం వల్ల నే ఎమ్మెల్యేలుగా గెలిచారని ఆయన అన్నారు. అదే స్థానిక నాయకుడు అయితే మనకు అన్నివేళలా అందుబాటులో ఉంటారని చిన్న శ్రీను లాంటి వ్యక్తి భీమిలి నియోజకవర్గానికి ఇన్చార్జిగా రావడం ప్రతి కార్యకర్త కూడా ఎంతో ధైర్యంగా ఉంటారని, జగన్మోహన్ రెడ్డి చేసే మంచిని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాన్ని ప్రతి వ్యక్తికి తెలియ పరచాలని ఆయన అన్నారు. అనంతరం చిన్న శ్రీను మాట్లాడుతూ నియోజవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఆత్మీయ సమావేశానికి ఇంత భారీ ఎత్తున ర్యాలీతో వచ్చి నాకు స్వాగతం పలికిన పద్మనాభం మండలం వైసీపీ శ్రేణులందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏదైతే పార్టీ నామీద నమ్మకంతో అప్పజెప్పిన ఈ బాధ్యతను ప్రతి కార్యకర్తకి అండగా ఉంటూ, నేను ఒక నాయకుడులా కాకుండా ఒక కార్యకర్తల మీలో కలిసి మీతో కలిసి అందరినీ సమన్వయ పరుచుకుంటూ వచ్చే ఎలక్షన్లలో పార్టీ గెలుపుకే కృషి చేస్తానని ఆయన అన్నారు. నేటి నుండి కార్యకర్తల మాటే నా మాటగా మీ అందరి నిర్ణయాల మేరకే ముందుకు వెళ్తానని ఆయన అన్నారు. ఏ కష్టం వచ్చినా కార్యకర్తకు, అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఉన్న వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థి విజయ గౌరిని గెలిపించండి

విశాలాంధ్ర – తగరపువలస: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వివిధ ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు బలపరిచిన కోరెడ్ల విజయ గౌరిని గెలిపించాలని కోరుతూ సీఐటీయూ నాయకులు గురువారం స్థానికంగా ఉన్న కె జి బి వి, చిట్టి వలస జెడ్పీ హై స్కూల్‌లో ఉపాధ్యాయులను కలిసి విజ్ఞప్తి చేశారు. తొలి ప్రాధాన్యత ఓటును వేసి పిడిఎఫ్ అభ్యర్థి విజయ గౌరిని గెలిపించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై శాసన మండలిలో మాట్లాడేవారు, ఉద్యమాలకు అండగా ఉండేవారు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే అని గుర్తు చేశారు. 2007లో శాసన మండలి పునరుద్ధరించిన తర్వాత గెలుపొందిన ఎమ్మెల్సీలు పిడిఎఫ్‌గా ఏర్పడి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, విద్యార్థి, యువజనులు, మహిళలు, దళిత, గిరిజన తరగతుల సమస్యలపై శాసన మండలి లోపల, బయట లేవనెత్తి వారికి అండగా ఉండేవారని వివరించారు. కార్యక్రమంలో సిపిఎం జివిఎంసి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు, సిఐటియు జోన్ కన్వీనర్ ఆర్ఎస్ఎన్ మూర్తి, నాయకులు ఎస్.అప్పల నాయుడు, ముద్దాడ రాము తదితరులు ఉన్నారు.